



EVENING EDITION

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
మంగళవారం
13-01-2026
పేజీలు: 02


# భర్త మహాశయులకు విజ్ఞప్తి రివ్యూ

కిషోర్ తిరుమల దర్శకత్వంలో మాస్ మహారాజా రవితేజ, డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఈ రోజు రిలీజ్ అయిన ఈ చిత్రం, మరి ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం! రామ్ (రవితేజ) వైన్ కంపెనీ ఓనర్. తన భార్య బాలమణి (డింపుల్ హయాతి) తో హ్యాపీగా లైఫ్ లీడ్ చేస్తూ ఉంటాడు. మరోవైపు బాలామణి తన భర్త పట్ల చాలా జాగ్రత్తగా అతి ప్రేమ చూపిస్తూ ఉంటుంది. పైగా తన భర్త అసలు తప్పు చేయడు అని నమ్ముతూ ఉంటుంది. ఇలాంటి రామ్ తన కంపెనీ పని మీద స్పెయిన్ వెళ్తాడు. అక్కడ జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో రామ్ కి మానస శెట్టి (ఆషికా రంగనాథ్) పరిచయం అవుతుంది. రామ్, మానస దగ్గర మాత్రం సత్యగా పరిచయం అవుతాడు. ఇద్దరూ ఒక్కటి అవుతారు. అనుకోకుండా జరిగిన ఆ తప్పు రామ్ అలియాస్ సత్య లైఫ్ ను ఎలా మార్చింది ?, రామ్ జీవితంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి ?, ఇంతకీ, మానస విషయం బాలామణికి తెలిసిందా? లేదా ?, తెలిశాక బాలామణి ఏం చేసింది ?, చివరకు రామ్ ఇద్దర్నీ ఎలా హ్యాండిల్ చేశాడు? అనేది మిగిలిన కథ. ‘‘ఇద్దరు అమ్మాయిల మధ్య నలిగే ఓ మొగుడి కథతో ఈ సినిమా సాగింది. కథలోని కామెడీ మరియు సంఘర్షణ బాగానే ఉంది. ఇక ఈ సినిమాలో కూడా ఎప్పటిలాగే రవితేజ తన డైలాగ్ డెలివరీ, తన బాడీ లాంగ్వేజ్ తో చాలా బాగా నటించాడు. కొన్ని చోట్ల వింటేజ్ రవితేజ కనిపిస్తాడు. రవితేజ ఫ్యాన్స్ కి ఈ సినిమా నచ్చుతుంది. హీరోయిన్లుగా నటించిన డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ తమ నటనతో ఆకట్టుకున్నారు. ఆషికా రంగనాథ్ తన క్యూట్ అండ్ హోమ్లీ లుక్స్ లో అందంగా కనిపిస్తూ.. తన నటనతోనూ ఆకట్టుకుంది. అలాగే, భార్య పాత్రలో డింపుల్ హయాతి పెర్ఫెక్ట్ గా సెట్ అయింది. రవితేజ, వెన్నెల కిశోర్, సునీల్ మధ్య వచ్చే కొన్ని సీన్స్ కొన్ని చోట్ల నవ్వించాయి. అలాగే, రవితేజ — సత్య మధ్య వచ్చే ఫన్ సీన్స్ కూడా బాగానే ఉన్నాయి. మరో ఫన్నీ పాత్రలో




నటించిన అజయ్ ఘోష్ కూడా నవ్వించడానికి కొత్తగా ట్రై చేశాడు. ఇక మిగిలిన నటీనటులు కూడా తమ పాత్రల పరిధి మేరకు బాగానే నటించారు. మొత్తానికి భార్యను మోసం చేసిన భర్త ట్రాక్.. అలాగే ఆ ట్రాక్ తో ముడి పడిన మిగిలిన పాత్రలు.. ఆ పాత్రల తాలూకు సీన్స్, చివరగా రవితేజ తన పాత్రలో నటించిన విధానం ఆకట్టుకుంది. ఈ సినిమా కథ బాగానే ఉన్నా.. కథనం కొన్ని చోట్ల చాలా రెగ్యులర్ గా సాగింది. ఫుల్ ఫన్ రైడ్‌లా సాగాల్సిన కథనం రొటీన్ ప్లేతో బోరింగ్ సీన్స్ తో తేలిపోయింది. రవితేజ ట్రేడ్‌మార్క్ ఎనర్జీ, కామెడీ టైమింగ్ ఆకట్టుకున్నా.. సన్నివేశాల్లో డెప్త్ లేకపోవడం, ఫోర్స్ ఫుల్ కామెడీ సీక్వెన్స్ ల కారణంగా మొత్తానికి ఈ సినిమా చాలా చోట్ల మెప్పించలేకపోయింది. దీనికితోడు రవితేజ పాత్రను, ఆ పాత్ర తాలూకు సీన్స్ ను కూడా దర్శకుడు రెగ్యులర్ గానే డిజైన్ చేసుకున్నాడు. ఇంటర్వెల్ కూడా ఏదో షాక్ మూమెంట్ ఇవ్వాలి కాబట్టి, ఫోర్స్ గా పెట్టినట్టు ఉంది. మొత్తమ్మీద కథలో ఉన్న కాన్ ఫ్లిక్ట్ ను కూడా కరెక్ట్ గా వాడుకోలేదు. దీంతో, సెకండ్ హాఫ్ ప్లేలో ఇంట్రెస్ట్ మిస్ అయింది. నిజానికి సెకండ్ హాఫ్ లో ఆసక్తికరమైన కథనాన్ని రాసుకోవడంలో దర్శకుడు విఫలం అయ్యాడు. హీరో — తారక్ పొన్నప్ప మధ్య మైండ్ గేమ్ ని ఇంకా ఇంట్రెస్ట్ గా బిల్డ్ చేసి ఉంటే బాగుండేది. అటు క్లైమాక్స్ లో కూడా ఉత్సుకత మిస్ అయ్యింది. కథనాన్ని ఇంకా ఆసక్తికరంగా మలిచే అవకాశం ఉన్నప్పటికీ, దర్శకుడు మాత్రం తన శైలిలోనే సినిమాని ముగించారు. పాటలు బాగున్నా వాటి ప్లేస్ మెంట్ కూడా బాలేదు. పాట పడాలి కాబట్టి, వాంటెడ్ గా సాంగ్ కి లీడ్ ను క్రియేట్ చేయడం సినిమా స్థాయికి తగ్గట్టు లేదు. దర్శకుడు కిషోర్ తిరుమల తన టేకింగ్ తో మెప్పించినా.. తీసుకున్న స్టోరీ లైన్ కి పూర్తి స్థాయిలో ఆకట్టుకునే విధంగా ఆయన స్క్రీన్ ప్లేను రాసుకోలేకపోయారు. సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇంకా బెటర్ గా ఉండాల్సింది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన పాటలు పర్వాలేదు. సినిమాటోగ్రఫీ కూడా బాగుంది. సినిమాలోని చాలా సన్నివేశాలను చాలా బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు. ఇక ఎడిటింగ్ విషయానికి వస్తే.. అక్కడక్కడ ఉన్న కొన్ని సాగతీత సీన్స్ ను ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ తగ్గించాల్సింది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయన నిర్మాణ విలువలు చాలా బాగున్నాయి. ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ అంటూ ఫ్యామిలీ ఫన్ ఎంటర్ టైనర్ గా వచ్చిన ఈ చిత్రంలో.. రవితేజ నటనతో పాటు ఆయన క్యారెక్టరైజేషన్ మరియు కొన్ని కామెడీ సీన్స్ బాగున్నాయి. ఐతే, రొటీన్ స్క్రీన్ ప్లే, అటు సీన్స్ కూడా స్లోగా రెగ్యులర్ గా సాగడం, హీరో — హీరోయిన్ల మధ్య కాన్ ఫ్లిక్ట్ ను కూడా సరిగ్గా వాడుకోలేకపోవడం వంటి అంశాలు సినిమాకి మైనస్ అయ్యాయి. రవితేజ నటనతో పాటు కొన్ని కామెడీ ఎలిమెంట్స్ మాత్రమే ఈ చిత్రంలో కనెక్ట్ అవుతాయి.





## తొలి రోజే దుమ్మురేపిన మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా సంచలన విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. సంక్రాంతి పండుగా సందర్భంగా జనవరి 12న గ్రాండ్ గా విడుదలైంది ఈ సినిమా. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాతో మరోసారి బ్లాక్ బస్టర్ అందుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఈ సినిమాలో అదిరిపోయే లుక్ లో అదరగొట్టారు. అలాగే మన శంకర వరప్రసాద్ గారు సినిమా మొదటి షో నుంచి పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. నయనతార హీరోయిన్ గా నటించిన ఈ సినిమాకు ప్రేక్షకులు నీరాజనాలు పడుతున్నారు. చివరల్డ్ వైడ్ గా విడుదలైన మన శంకర వరప్రసాద్ గారు సినిమా ఏకంగా రూ. 84కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. ప్రీమియర్స్, మొదటి రోజు కలెక్షన్స్ కలుపుకొని మన శంకర వరప్రసాద్ గారు సినిమా ఏకంగా రూ. 84 కోట్లు వసూల్ చేసిందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ మేరకు ఆసక్తికర పోస్టర్ ను విడుదల చేశారు. దాంతో అభిమానులు అందంలో తేలిపోతున్నారు.




## నవీన్ ఎనర్జీ.. శాన్వీ మేఘన మెరుపులు

టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో నవీన్ పోలిశెట్టి నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘అనగనగా ఒక రాజు’. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ‘ఆంధ్ర టూ తెలంగాణ’ అనే మాస్ లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాటలో శాన్వీ మేఘన తన గ్లామర్‌తో, అదిరిపోయే స్టెప్పులతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలువగా.. నవీన్ తన మార్క్ ఎనర్జీతో అలరించాడు. మిక్కి జే మేయర్ సంగీతం అందించిన ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యం .



## కొత్త వీడియో రిలీజ్ చేసిన ట్రంప్ బృందం


అమెరికాలోని మినియాపోలిస్‌లో రెనీ నికోల్ గుడ్ అనే మహిళను అమెరికా ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్ ఒకరు కాల్చి చంపిన ఘటన తెలిసిందే. ఈ ఘటనకు చెందిన కొత్త వీడియోను అమెరికా ప్రభుత్వం రిలీజ్ చేసింది. అయితే ఆ మహిళ రోడ్డుకు అడ్డంగా కారును నిలిపి, హారన్ బ్లో చేసినట్లు ఆ వీడియోలో ఉన్నది. మంచుతో నిండిన రోడ్డుపై ఫెడరల్ ఆఫీసర్లు అక్కడ ఉన్నట్లు తెలుస్తోంది. ఇమ్మిగ్రేషన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో రెనీ గుడ్ హత్యకు గురైంది. ప్రస్తుతం అమెరికాలో ఈ ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. ఇమ్మిగ్రేషన్ ఆఫీసర్ ఆత్మరక్షణలో భాగంగా షూట్ చేశాడా లేక నిర్లక్ష్యంగా వ్యవహరించాడా అన్న కోణంలో అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కొత్తగా రిలీజైన వీడియో మూడున్నర నిమిషాలు నిడివి ఉన్నది. అక్కడ ఉన్న ఓ వ్యక్తి ఆ వీడియోను తీశాడు. హోంల్యాండ్ సెక్యూర్టీ శాఖ ఈ వీడియోను తమ ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. అయితే రోడ్డుపై ఓ మహిళ తన కారును అడ్డంగా ఆపి, హారన్ బ్లో చేసింది.

## చెత్తకుప్పలో దొరికిన 36 తులాల నగలు.. పోలీసులకు అప్పగించిన పారిశుద్ధ్య కార్మికురాలు



చెన్నైలోని టీ నగర్ లో రోడ్లు శుభ్రం చేస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికురాలికి చెత్తకుప్పలో 36 తులాల బంగారు నగలు దొరికాయి. వెంటనే ఆమె ఆ నగల బ్యాగును తీసుకెళ్లి సమీపంలోని పోలీస్ స్టేషన్ లో అప్పగించి, వాటిని పోగొట్టుకున్న వారికి అందజేయాలని కోరింది. సోషల్ మీడియా ద్వారా ఈ విషయం తెలుసుకున్న సీఎం ఎంకే స్టాలిన్.. సదరు కార్మికురాలిని తన ఆఫీసుకు పిలిపించుకుని సత్కరించారు. ఆమె నిజాయతీని మెచ్చుకుంటూ రూ.లక్ష బహుమతిగా అందించారు. వివరాల్లోకి వెళితే.. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న పద్మ (45) ఆదివారం ఎప్పటిలాగే విధుల్లో నిమగ్నమైంది. టీ నగర్ లోని ముపాతు అమ్మన్ కోయిల్ వీధిలో రోడ్లను శుభ్రం చేస్తోంది. మధ్యాహ్నానికి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు బయలుదేరింది. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న ఓ తోపుడు బండిపై ప్లాస్టిక్ బ్యాగ్ కనిపించింది. చుట్టూ ఎవరూ లేకపోవడంతో బహుశా అందులో చెత్త నింపి అక్కడ వదిలేసి వెళ్లారేమోనని భావించింది. దానిని చెత్తకుప్పలో పడేద్దామనుకుని, అసలు ఆ బ్యాగులో ఏముందో చూద్దామని అనుకుంది. బ్యాగు తెరచిచూడగా బంగారు నగలు కనిపించాయి. దీంతో అక్కడే కాసేపు ఎదురుచూసిన పద్మ.. ఆ నగల కోసం ఎవరూ రాకపోవడంతో బ్యాగును నేరుగా పాండీ బజార్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి అప్పగించింది. పోలీసులు ఆ బ్యాగును పరిశీలించగా.. మొత్తం 36 తులాల బంగారు నగలు ఉన్నట్లు తేలింది. వాటి విలువ సుమారు రూ.45 లక్షలకు పైనే ఉంటుందని పోలీసులు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. రమేష్ అనే వ్యక్తి వాటిని పోగొట్టుకున్నట్లు గుర్తించారు. తన స్నేహితుడితో మాట్లాడుతున్న సమయంలో నగల బ్యాగును తోపుడు బండిపై పెట్టిన రమేష్.. తర్వాత బ్యాగును మరిచిపోయి వెళ్లినట్లు గుర్తించారు. ఆ నగలను కొన్న పత్రాలను పరిశీలించిన తర్వాత పోలీసులు వాటిని రమేష్ కు అప్పగించారు.

## ‘చీకటిలో’ భయాన్ని పరిచయం చేస్తున్న శోభిత!.. ఆసక్తికరంగా ట్రైలర్




శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ ‘చీకటిలో’. ఈ సినిమా ట్రైలర్ విడుదలై ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. అక్కినేని నాగచైతన్యతో వివాహం తర్వాత ఆమె నుంచి వస్తున్న మొదటి సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్ చూస్తుంటే శోభిత ఇందులో ‘సంధ్య’ అనే ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ మరియు పాడ్‌కాస్టర్ పాత్రలో కనిపిస్తోంది. నగరంలో వరుసగా జరుగుతున్న హత్యలు, ముఖ్యంగా తన స్నేహితుల మరణాల వెనుక ఉన్న మిస్టరీని ఛేదించేందుకు ఆమె ప్రయత్నిస్తుంది. ‘చీకటిలో’ అనే పేరుతో ఆమె నిర్వహించే ట్రూ-క్రైమ్ పాడ్‌కాస్ట్ ద్వారా సీరియల్ కిల్లర్ గురించిన షాకింగ్ నిజాలను ఎలా వెలికితీసింది అనేది ఈ సినిమా ప్రధానాంశం. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో జనవరి 23న విడుదల కానుంది. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డి. సురేష్ బాబు నిర్మిస్తుండగా.. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నాడు.

## అందాలు ఫుల్లు.. ఆఫర్స్ నిల్లు

రాశి సింగ్.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ మంచి ఇమేజ్ సంపాదించుకుంద. ఆది సాయి కుమార్ జోడిగా శశి మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అమ్మడు.ఆ తర్వాత సంతోష్ శోభన్ సరసన ప్రేమ్ కుమార్, భూతద్దం భాస్కర నారాయణ, ప్రసన్న వదనం, బ్లైండ్ స్పాట్ వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. అలాగే ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు చిత్రంల నటించింది.అందం, అభినయంతో కుర్రాళ్లకు కునుకు లేకుండా చేసిన ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ భామకు అంతగా అవకాశాలు రావడం లేదు. ప్రస్తుతం ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న రాశి సింగ్.. నిత్యం ఏదోక ఫోటోషూట్ షేర్ చేస్తుంది. ట్రెడిషనల్, గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.



సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# రిటైర్‌మెంట్ ప్రకటించిన అలీసా హీలీ





ఆస్ట్రేలియా మహిళల క్రికెట్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ అలీసా హీలీ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. రానున్న టీ20 ప్రపంచ కప్ ముంగిట హీలీ ఈ నిర్ణయం తీసుకోవడంతో అభిమానులతో పాటు క్రికెట్ మాజీలు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఫిబ్రవరి-మార్చి 2026లో భారత్‌తో స్వదేశంలో జరిగే సిరీస్ ఆమెకు చివరిదని హీలీ ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించింది.'ఇది చాలా రోజులుగా మనసులో ఉన్న నిర్ణయమే. గత కొన్ని సంవత్సరాలు శారీరకంగా కంటే మానసికంగా ఎక్కువ అలసిపోయాను. గాయాలు కూడా వెంటాడాయి. పోటీ తత్వం పూర్తిగా తగ్గకపోయినా, కొంత తగ్గినట్లు అనిపించింది. రానున్న భారత సిరీస్‌లో నేను చివరిసారిగా ఆస్ట్రేలియా తరఫున ఆడుతూ కనిపిస్తాను. నాకు ఇప్పటికీ ఆస్ట్రేలియా తరఫున ఆడాలనే ఉంది. కానీ ప్రారంభం నుంచీ నన్ను ముందుకు నడిపించిన పోటీతత్వాన్ని నేను ఇప్పుడు కోల్పోయాను. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నా' అని అలీసా అంది. 'నేను టీ20 జట్టులో లేను. కాబట్టి భారత్‌తో టీ20 సిరీస్‌లో నేను ఆడటం లేదు. కానీ.. నేను నా కెరీర్‌ను టెస్ట్, వన్డే కెప్టెన్‌గా స్వదేశంలో భారత్‌తో ఆడుతూ ముగిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఈ క్యాలెండర్‌లో మాకు ఇది పెద్ద సిరీస్' అని ఆమె అన్నారు. ఫిబ్రవరి 15 నుంచి భారత మహిళల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు టీ20, మూడు వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. 2025 వన్డే ప్రపంచకప్ సమయంలో హీలీ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఆ గాయం తనపై తీవ్ర ప్రభావం చూపిందని హీలీ తెలిపింది. 'రిటైర్మెంట్ నిర్ణయం బాధ కలిగించలేదు. క్రికెట్ కంటే జీవితం చాలా పెద్దదనే దృష్టి కోణం నాకు ఎప్పుడూ ఉంది. మార్చి తర్వాతి జీవితం పట్ల ఆసక్తిగా ఉన్నాను' అని అలీసా చెప్పుకొచ్చింది. ఆస్ట్రేలియాకు 8 సార్లు ప్రపంచకప్‌లు అందించిన ఘనత హీలీది. 2010, 2012, 2014, 2018, 2020, 2023 టీ20 ప్రపంచకప్‌లు, 2018, 2019 వన్డే ప్రపంచకప్‌లలో ఆమె కీలక పాత్ర పోషించింది. స్వదేశంలో భారత్‌తో చివరి పోరుతో ఒక దిగ్గజ క్రికెటర్ తన కెరీర్‌కు ఘన ముగింపు ఇవ్వనుంది.

## సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులను ఏరియల్ వ్యూ చేసిన లోకేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. సంక్రాంతి పండుగ కోసం తమ స్వగ్రామం నారావారిపల్లెకు హెలికాప్టర్‌లో వెళుతున్న సమయంలో వారు మార్గమధ్యంలో ఈ పనులను వీక్షించారు. సూర్యలంక బీచ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా, కేంద్ర ప్రభుత్వం 'స్వదేశీ దర్శన్ 2.0' పథకం కింద రూ.97 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్ వసతులు, అడ్మినిస్ట్రేషన్ భవనం, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌తో పాటు 'సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్' ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. జరుగుతున్న పనుల పురోగతిని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ గగనతలం నుంచి పరిశీలించారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఈ సాయంత్రం కుటుంబంతో కలిసి నారావారిపల్లెకు చేరుకున్నారు. వారు జనవరి 15 వరకు అక్కడే బస చేయనున్నారు.



ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడంతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా చేయనున్నారు.

## ఇరాన్ నిరసనలు.. 648 మంది మృతి

ఇరాన్‌లో కొనసాగుతున్న నిరసనల్లో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటి వరకూ 648 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది గాయపడ్డారు. దాదాపు 10 వేల మందిని సైన్యం అరెస్ట్ చేసినట్లు అమెరికాకు చెందిన ఓ సంస్థ తెలిపింది. మరోవైపు అమెరికాతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని ఇరాన్ తాజాగా ప్రకటించింది. యుద్ధానికి తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని తెలిపింది. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా హింసాత్మక ఆందోళనలు జరుగుతున్న ఇరాన్‌లో ఒక్క నిరసనకారుడిని హతమార్చినా తాము సైనిక జోక్యం చేసుకుంటామని పదే పదే హెచ్చరికలు జారీచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వంతో



సంప్రదింపులను ఇరాన్ నాయకత్వం కోరుకుంటున్నట్లు ప్రకటించారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ టెహ్రాన్‌లో విదేశీ రాయబారుల సదస్సులో ప్రసంగిస్తూ ఇస్లామిక్ రిపబ్లిక్ యుద్ధాన్ని కోరుకోవడం లేదని, కాని యుద్ధానికి సర్వసన్నద్ధంగా ఉందని చెప్పారు.


## రీ ఎంట్రీ కోసం పూజా హెగ్డే

చేతిలో ఉన్న సినిమాలు ఆడక.. కమిటైన సినిమాలు ఆగిపోయి.. సెలెక్ట్ అయిన సినిమాల నుంచి తప్పించి.. ఓ టైమ్‌లో చుక్కలు చూసింది పూజా. తెలుగులో ఈమె కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. టాలీవుడ్ పట్టించుకోకపోవడంతో తమిళం, హిందీపై ఫోకస్ చేస్తున్నారు పూజా. ఈ మధ్యే తమిళంలో సూర్యతో నటించిన రెట్రో డిజాస్టర్ కావడం పూజాకు మరో దెబ్బ. కలిసొస్తుందనుకున్న కూలీ కూడా ఈమెకు పెద్దగా వర్క్ అవ్వలేదు. మోనిక సాంగ్ హిట్టైనా.. సినిమా ఫట్ అయింది. తెలుగులో చాలా రోజుల తర్వాత దుల్కర్ సల్మాన్ సినిమా సైన్ చేసారు పూజా. దుల్కర్ సినిమా కోసం ఏకంగా 2.5 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఫ్లాపుల్లో ఉన్నపుడు కూడా ఈ స్థాయి రెమ్యునరేషన్ అంటే చిన్న విషయం కాదు. ప్రస్తుతం ఈమె చేతిలో దుల్కర్‌తో పాటు విజయ్ జన నాయగన్ ఉన్నాయి.



## సంక్రాంతి వేళ ఏపీకి చలి పంజా.. రాబోయే ఐదు రోజులు గజగజ వణకాల్సిందే!

రాష్ట్రవ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు మొదలవుతున్న తరుణంలో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొమరిన్ తీర ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై కనిపిస్తోంది. దీని ప్రభావంతో సూర్యరశ్మి నేరుగా భూమిని తాకకపోవడంతో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయి, రోజంతా చల్లని వాతావరణం నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో కోస్తా ఆంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు కురిసి ప్రజలను కాస్త ఇబ్బందికి గురిచేశాయి. ఈ వర్షాల కారణంగా గాలిలో తేమ శాతం పెరిగి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. పండుగ పూట కురిసిన ఈ చినుకులు అటు రైతులను, ఇటు ప్రయాణికులను అప్రమత్తం చేశాయి. అయితే నేటితో వర్షాల ప్రభావం తగ్గి, రాబోయే రోజుల్లో ఆకాశం పూర్తిగా నిర్మలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రేపటి నుంచి రాష్ట్రంలో అసలైన చలి



పంజా విసరనుంది. ఆకాశం మేఘాలు వీడి తేటగా మారడంతో ఉత్తర భారతం నుంచి వచ్చే శీతల గాలుల తీవ్రత పెరగనుంది. దీనివల్ల రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు పడిపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, గ్రామీణ జిల్లాల్లో తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉండటంతో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ చలి తీవ్రత రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## బ్యాంక్ అకౌంట్ నుంచే నేరుగా ట్రాఫిక్ చలాన్ కట్

### తీవ్రంగా ఖండించిన బీఆర్‌టీయూ

బ్యాంక్ అకౌంట్ నుంచే నేరుగా ట్రాఫిక్ చలానా కట్ చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) తీవ్రంగా ఖండించింది. వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో బ్యాంక్ అకౌంట్‌ను తప్పనిసరిగా జత చేయాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత స్వేచ్ఛకు విరుద్ధమైనదని బీఆర్‌టీయూ ఉపాధ్యక్షులు అత్తినమోని నాగేశ్ కుమార్ విమర్శించారు. ఇది ప్రజల హక్కులను హరించే ప్రమాదకర నిర్ణయమని పేర్కొన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు చెట్టు చాటున, పుట్ట చాటున దాగి ఫోటోలు తీసి చలానాలు విధిస్తున్న పరిస్థితి ఉందని ఆయన అన్నారు.








## మరోసారి ఖాకీ డ్రెస్ వేసిన రాణి ముఖర్జీ

బాలీవుడ్ సీనియర్ నటి రాణి ముఖర్జీ ప్రధాన పాత్రలో నటించిన పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ 'మర్దానీ 3' (Mardaani 3) ట్రైలర్ తాజాగా విడుదలైంది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శివానీ శివాజీరాయ్ పాత్రలో రాణి ముఖర్జీ మరోసారి విశ్వరూపం చూపించబోతోంది. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో రెండు సినిమాలు రాగా.. సూపర్ హిట్‌ను అందుకున్నాయి. ఇప్పుడూ తాజాగా మూడో సినిమా విడుదల కాబోతుంది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. దేశంలో వేల సంఖ్యలో అదృశ్యమవుతున్న బాలికల చుట్టూ ఈ కథ తిరుగబోతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు భయంకరమైన 'బెగ్గర్ మాఫియా' ముఠాల అరాచకాలను ఈ సినిమాలో చూపించనున్నారు. ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న అసలు సూత్రధారి 'అమ్మ' అనే క్రూరమైన మహిళను పట్టుకోవడానికి శివానీ చేసే పోరాటం ఏంటి అనేది ఈ సినిమా కథ. బాలీవుడ్‌లో రాణి ముఖర్జీ ప్రస్థానం 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సినిమాను ఒక మైల్‌స్టోన్‌గా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించింది. అభిరాజ్ మినావాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మించారు. రాణి ముఖర్జీతో పాటు 'శైతాన్' ఫేమ్ జానకి బోడివాలా కీలక పాత్రలో కనిపిస్తుండగా, మల్లికా ప్రసాద్ విలన్‌గా మెప్పించనుంది. ఈ చిత్రం జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.


## ఉత్తరాఖండ్‌లో స్వల్ప భూకంపం.. రిక్టర్ స్కేల్‌పై 3.5 తీవ్రత

ఉత్తరాఖండ్‌లోని భాగేశ్వర్ జిల్లాలో సోమవారం ఉదయం 7.25 గంటలకు 3.5 తీవ్రతతో స్వల్ప భూకంపం సంభవించింది. సుమారు 10 కిలోమీటర్ల లోతులో భూమి కంపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. తీవ్ర చలి ఉన్నప్పటికీ, ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. భాగేశ్వర్‌తో పాటు రిషికేశ్, హరిద్వార్‌లలో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి.



## సంక్రాంతి వేళ కాలి బూడిదైన సార్లంకపల్లె.. బాధితులకు అండగా ఉండాలని చంద్రబాబు ఆదేశం

కాకినాడ జిల్లా సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అన్ని విధాలుగా ఉండాలని అధికారులను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలనాన్నారు. కాగా, తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేలు నగదు అందజేస్తున్నామని అధికారులు తెలిపారు. సంక్రాంతి పండుగ వేళ సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంగళవారం నాడు మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం పెను విషాదాన్ని తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సందర్భంగా బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు చంద్రబాబుకు వివరించారు. తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి రూ.25వేల గనదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు



ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతరసాయం అందజేయాలని సూచించారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.